# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం
# వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం
# వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్
# రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు
## తేది:15.08.2020(శనివారం ఉదయం) వరకు

<u>బులెటిన్ నెం . XXXI/64/2020</u> <u>తేది:10.08.2020</u>

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 26-34 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21-26 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 28-34 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21-25 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో వర్షాధార పంటపొలాల్లో నుండి మురుగు నీటిని తీసివేయాలి.

**వరి**

- వరి నారుమళ్ళలో కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను 200 చ.మీ. నారుమడికి (5 సెంట్లకు) ఒక కిలో చొప్పున నారు పీకే వారం రోజుల ముందు చల్లుకోవాలి.
- వరిలో దోమపోటు ఉధృతి తగ్గించుటకు ప్రతి రెండు మీటర్లకు 20 సెం.మీ. కాలిబాటను వదులుకొని తూర్పు పడమర దిశలలో వరసలను ఉండే విధంగా వరినాట్లు వేసుకోవాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో తాటాకు తెగులు మరియు కాండంతొలుచు పురుగు ఆశించుటకు అనుకూలం. పురుగు మరియు తెగులు గమనించినట్లయితే, నివారణకు

  **తాటాకు తెగులు**

  – 2 మి.లీ. ప్రోఫినోఫాస్ లేదా 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

  **కాండంతొలుచు పురుగు**

  – 10 కిలోల కార్బోఫురాన్ 3G గుళికలు లేదా 4 కిలోల ఫోరేట్ గుళికలను నాటిన 15-20 రోజుల తరువాత ఎకరా పొలంలో వేసుకోవాలి.

**మొక్కజొన్న**

- మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించినట్లుగా గమనించడమైనది. నివారణకు,
  – విషపు ఎర తయారు చేసుకోవడానికి గాను 10 కిలోల వరి తవుడులో 2 కిలోల బెల్లంను కలిపి 2-3 లీ నీటిని చేర్చి సుమారు 24 గంటల పాటు పులియనిచ్చి మరుసటిరోజు 100 గ్రా. థైడికార్బ్ ను కలుపుకొని ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసి మొక్క సుడులలో వేసుకోవాలి.

– ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. లేదా క్లోరాన్ట్రినిలిప్రోల్ 0.4 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

- ప్రస్తుత పరిస్థితులలో నేలలో తేమ లభ్యత ఉన్నందున, **మొక్కజొన్నలో మోకాలు ఎత్తు దశలో పైపాటుగా ఎకరానికి 60 కిలోల యూరియా వేసుకోవాలి.**

**ప్రత్తి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో రసం పీల్చే పురుగులు ఆశించడానికి అనుకూలం, నివారణకు, **ఇమిడాక్లోప్రిడ్** మందును మరియు నీటిని 1:20 నిష్పత్తిలో కలిపి లేత కాండంపై మెత్తని బ్రష్ తో విత్తిన 60 రోజుల పైరుకు పూయవలెను.
- ప్రస్తుత పరిస్థితులలో నేలలో తేమ లభ్యత ఉన్నందున, **ప్రత్తిలో పైపాటుగా ఎకరానికి 25 కిలోల యూరియా మరియు 10 కిలోల పొటాష్ వేసుకోవాలి.**
- అధిక వర్షాలు మరియు ఆకాశం మేఘావృతమై ఉండడం వలన ప్రత్తిలో వడలు తెగులు సోకుటకు అనుకూలం. నివారణకు, 3 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును ఒక లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్ళను పూర్తిగా తడపాలి.

**కంది**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు **కందిలో పేనుబంక ఆశించడమైనది.** నివారణకు, **1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ మందును మరియు 20గ్రా. యూరియా లేదా 5గ్రా. మల్టి కె లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.**

**సోయాచిక్కుడు**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు సోయాచిక్కుడులో పెంకు పురుగు ఆశించడానికి అనుకూలం. **నివారణకు 1.25 మి.లీ. ట్రైజోఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు సోయాచిక్కుడులో **కాండం తొలిచే ఈగ** ఆశించడానికి అనుకూలం. **నివారణకు 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

**కూరగాయలు**

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- టమాట, వంగ మరియు మిరప నారుమళ్ళు పోసుకోవాలి.
- నీటి వసతి గల ప్రాంతాలలో బెండ, చిక్కుడు మరియు తీగజాతి కూరగాయలను విత్తుకోవాలి.
- అధిక వర్షాలు మరియు ఆకాశం మేఘావృతమై ఉండడం వలన కూరగాయ పంటల నారుమళ్ళలో నారు కుళ్ళు తెగులు సోకుటకు అనుకూలం. నివారణకు ఈ క్రింది యాజమాన్య పద్ధతులు పాటించవలెను.
  - 3 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును ఒక లీటరు నీటికి కలిపి నారుమడిని పూర్తిగా తడపాలి.
  - నారుమళ్ళలో మురుగు నీటి వసతిని ఏర్పాటు చేసుకోవాలి.
  - విత్తే ముందు కిలో విత్తనానికి 5 గ్రా. ఇమిడాక్లోప్రిడ్ మరియు 3 గ్రా. కాప్టాన్ చొప్పున విత్తనా శుద్ది చేసి నారుమడిలో రసం పీల్చే పురుగులు మరియు ఆకుమచ్చ తెగుళ్ళను నివారించవచ్చును.
  - విత్తనాలను ఎత్తైన నారుమళ్ళలో 10 సెం. మీ ఎడంతో వరుసలలో విత్తుకోవలెను.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు
  - కోళ్ళలో కొక్కెర తెగులు, గొర్రెలలో చిటుకు, మశూచి వ్యాధి మరియు PPR
  - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి, గొంతు మరియు గాలికుంటు వ్యాధి, సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.

**ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి**

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901